## వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా

**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ లో నాలుగో తరగతి ఉద్యోగులు సుమారు 1000 మంది ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు ( సోమవారం) హైదరాబాద్ లోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటియూసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు నవంబర్, డిసెంబర్, జనవరి వేతనాలు తక్షణమే చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.15600 చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదిన రెగ్యులర్ ఉద్యోగులకు ఎలాగైతే వేతనాలు చెల్లిస్తున్నారో.. అదే విధంగా ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు కూడా ఒకటవ తేదీన ప్రతి నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ నాలుగో తరగతి ఉద్యోగులందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ సెంటర్‌లపై తనిఖీలు లేనట్లేనా?



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి మూడవ సెంటర్ టీచర్ శీలం సరిత,నాలు గవ సెంటర్ మంజులలు విధులు నిర్వర్తిస్తున్నారు.మూడవ సెంటర్ లో పది మంది పిల్లలు ఉండగా.. ఒకరు కూడా హాజరు కాలేదు. నాలుగవ సెంటర్ లో ఎనిమిది మంది పిల్లలు ఉండగా ఇద్దరు పిల్లలు హాజరయ్యారు.స్థానికుల సమాచారం మేరకు..అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీలు సమయ పాలన పాటించడం లేదని వెల్లడిం చారు.సమయం ప్రకారం సెంటర్ లు తీయకపోవడంతో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని పలువురు ఆరోపిస్తున్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పిల్లలకు అందించే పోషకాహారంలో లోపాలు ఉండడంతో అనారోగ్యం పాలవు తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.సంబంధిత అధికారుల తనిఖీలు లేవన్నట్లుగా కనిపిస్తోంది. అంగన్వాడి టీచర్ల పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/ములుగు:**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడుకాకుల మర్రి లక్ష్మ ణ్‌బాబు వార్డులో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి మనది...కెసిఆర్ మార్క్ నాడు కెసిఆర్ ములుగును జిల్లాగా మార్చి ఇక్కడ మెడికల్ కాలేజీని మంజూరు చేసి భవన పనులు ప్రారంభించారని, మల్లంపల్లిని మండలంగా, ములుగును మున్సిపాలిటీగా తీర్చిదిద్దించి బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేస్తాం

**ప్రజాపక్షం/తొర్రూరు :** అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తొర్రూరు మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరికి అందే విధంగా చూస్తున్న బిజెపి పార్టీని ప్రతీ ఒక్కరూ ఆదరించి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపితొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సహ ఇన్‌చార్జ్ జలగం రంజిత్, వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న వార్డు అభ్యర్థులు పూసాల రజిత శ్రీమాన్, పల్లె కుమార్, తూర్పాటి సాయి ముకేశ్, తూర్పాటి సారయ్య, పైండ్ల రాజేశ్, గట్ల శ్రావణి భరత్, మంగళపల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్‌లకు దరఖాస్తులు


**ప్రజాపక్షం/జనగామ :**సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026–28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ల జారీకిఇ జర్నలిస్టులు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ కోరారు. ఆదివారం ఆయనొక ప్రకటన చేస్తూ ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి ఈ నెల 28తో ముగుస్తుందన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్తఅక్రిడిటేషన్‌కార్డులు జారీ చేస్తామని, జిల్లా స్థాయి అక్రిడిటేషన్‌లకోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టు పేరల జాబితాను జిల్లా పౌరసంబందాల శాఖ అధికారిక అందజేయాలన్నారు.అర్హతకలిగినవారుఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సిపిఐను మోసగించిన కాంగ్రెస్‌ను ఓడించండి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలో సిపిఐని మోసం చేసిన కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని కష్టజీవుల పార్టీ సిపిఐ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయసారధి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తూ మహబూబాబాద్ పట్టణ పరిశుభ్రత కొరకు నీటి సరఫరా నిరంతరం పనిచేస్తూ వీధిలైట్ల వెలుగు అమర్చాలని మునిసిపాలిటీ నిధుల్ని దుర్వినియోగపర్చకుండా ప్రజాపక్షంగా నిలిచే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆదివారము రోజున మహబూబాద్ పట్టణంలో గడపగడప తిరిగి స్థానిక అభ్యర్థులతో పాటు బి. విజయసారధి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రచారం నిర్వహించడం నిర్వహిస్తూ ఓటర్లకు వివరించారు. బూర్జువా పార్టీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అవినీతి, బంధుప్రీతి వివక్షతతో ఉంటాయని, అట్లాంటి అభివృద్ధి వ్యతిరేక శక్తులను ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. డబ్బు, మద్యం, అధికార బలాన్ని వినియోగించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఓటర్లను ప్ర లోభాలకు గురి చేసే అభ్యర్థుల్ని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు వివరించారు.

# పార్టీలకు మధ్యంతర పరీక్ష

### సవాల్‌గా మారిన మున్సిపోల్స్
### పట్టుకోసం పార్టీల యత్నాలు
### పట్టణాలలో వేడెక్కిన రాజకీయం




**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు మధ్యంతర పరీక్షగా మారాయి. అసెంబ్లీ సెగ్మెంట్లలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపినేతలు తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఇక వామపక్ష పార్టీలు తమకు బలమున్న స్థానాలలో గెలుపుకోసం శ్రమిస్తున్నారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలను ప్రధానమైన మూడు పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు రాష్ట్రస్థాయిలో చాలెంజ్‌గా భావిస్తున్నప్పటికీ అంతకంటే ఎక్కువగా ఈ పక్షాల్లోని అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ప్రధాన నేతలు తమ వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకుంటున్నారు. దీనివల్ల పోటీ తీవ్రమై గెలుపోటములపై నాయకులు సవాళ్ళు, ప్రతిసవాళ్లు విసురుకుంటూ స్థానికంగా రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 7 మున్సిపల్ కార్పొరేషన్ లు , 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. తాజాగా నామినేషన్లు, ఉపసంహరణ ముగిసి ప్రచారంలో దూసుకు పోతున్నాయి. అభ్యర్థులెవరో తేలిపోయి ప్రజల వద్దకు పరుగులు పెడుతున్నారు. దీంతో వామపక్ష పార్టీలతో పాటు మూడు పార్టీల ప్రచార పర్వం ఊపందుకున్నది. ఈ నెల 11వ తేదీన పోలింగ్, 13న కౌంటింగ్ జరుగనున్నందున ఈ సమయంలో వీలైనంత ఎక్కువమంది ఓటర్లను ప్రభావితం చేసేందుకు సర్వశక్తులొడ్డతున్నారు. రాజకీయ పార్టీల నేతలు, బరిలో నిలిచిన అభ్యర్ధుల కంటే ఓటర్లు కూడా ఒకింత తెలివిగా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ఓటర్లతో పోల్చితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు పట్టణ ప్రాంతాలు కావడంతో నేతల కంటే కూడా హుషారుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు నాయకులు కూడా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.

**అసెంబ్లీ కేంద్రంగా ఎన్నికలు**

తాజాగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఈ రాజకీయపోటీ పతాకస్థాయికి చేరింది. మూడు పార్టీలకు చెందిన వారిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తులు, ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమిపాలైన వారు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, మాజీ ఎంపిలు 'అసెంబ్లీ' సెగ్మెంట్ కేంద్రంగా ఈ రాజకీయం హోరాహోరిగా సాగుతోంది. ఈ ఎన్నికలను గెలిచినవారు, ఓడిన వారు ఎవరికి వారు మధ్యంతర పరీక్షగా భావించడమే ప్రధాన కారణం. గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అందులో నియోజకవర్గ కేంద్రంలో తమ పట్టు సడలిందా? పెరిగిందా? అనే లెక్కలు వేసుకునేందుకు ఒక అవకాశంగా ఎంచుకున్నారు. ఇందులో విపక్ష బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలతో పోల్చితే అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఒకింత అగ్ని పరీక్షగా మారిందని చెప్పవచ్చు. అధికార పార్టీగా తమ పట్టు కోల్పోతే అధిష్టానం వద్ద పలుకుబడి సన్నగిల్లే అవకాశం ఉంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీల అభ్యర్థులు ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు, ఇందులో ఎక్కువ మంది మాజీ ఎమ్మెల్యేలు తమ బలమేమైనా పెరిగిందా? లేదా? అని ఆశతో ఎదురుచూస్తున్నారు. తమపై గెలిచిన ఎమ్మెల్యేపై వ్యతిరేకతతోపాటు తమ పార్టీ, తమ వ్యక్తిగత పట్టు ఏమైనా పెరిగిందా? లేదా? అనే బేరీజు వే సుకునేందుకు సిద్ధమవుతున్నారు. బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులే నియోజకవర్గ ఇన్‌చార్జులుగా ఉన్నందున వ్యక్తిగతంగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక ఎంపిలు తమ నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితికి దీన్ని కొలమానంగా పరిగణిస్తున్నారు. కాంగ్రెస్ ఎంపిలు సాధారణ స్థాయిలో ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుండగా, బిజెపికి చెందిన ఎంపిలు మాత్రం ఈ ఎన్నికలను సవాల్ గా భావిస్తున్నారు. తమ ఎంపి నియోజకవర్గ పరిధిలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో గెలుపునకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీల నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఎమ్మెల్యేలు తిరిగి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడంతోపాటు నియోజకవర్గంలో తాజా బలాబలాలేంటని తెలుసుకునేందుకు ఇదొక ఛాన్సుగా భావిస్తున్నారు. అందుకే ఎంతకైనా సిద్ధమవుతూ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని యోచిస్తున్నారు.

**పట్టు కోసం గట్టి ప్రయత్నాలు**

ప్రధాన అంశమేమిటంటే ప్రస్తుతం ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల్లో ఒకటి, అర ఉదాహరణకు తుంగతుర్తి, పాలకుర్తి లాంటివి నియోజకవర్గాలు మినహా మెజార్టీ నియోజకవర్గ కేంద్రాలుగా ఉన్న పట్టణాలు, జిల్లా కేంద్రాలు కావడం గమనార్హం. తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా తిరుమలగిరి, పాలకుర్తిలో తొర్రూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు మూడు మున్సిపాలిటీలున్నాయి. ఉదాహరణకు డోర్నకల్ నియోజకవర్గంలో డోర్నకల్, మరిపెడ, మహబూబాద్ నియోజకవర్గంలో మహబూబాద్, కేసముద్రం, జనగామలో జనగామ, చేర్యాల ఉన్నాయి. ఈ మున్సిపల్, కార్పొరేషన్ పట్టణాలే రాజకీయ మలుపులు, మార్పులకు కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రంలో పట్టు సాధిస్తే ఏ పార్టీకైనా అదనపు బలంగా భావిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పట్టుతప్పితే పుట్టిమునిగినట్లేనని భావిస్తారు. ఈ కారణంగా నిన్నమొన్న జరిగిన పంచాయతీ ఎన్నికలతో పోల్చితే మున్సిపల్ ఎన్నికల్లో నువ్వానేనా అనేరీతిలో పోటీపడుతున్నారు. ఎన్నిపాట్లుపడైనా తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు పొత్తులు, ఎత్తులు ప్రయోగిస్తున్నారు. విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తమ వ్యక్తిగత పలుకుబడిని పనంగా పెడుతున్నారు. ఈ క్రమంలో డబ్బును లెక్కలోకి తీసుకోకుండా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. మాసం, మద్యం, విందులతో పాటు చీరెలు, సారెలు రకరకాల బహుమతుల ద్వారా ఓటర్లకు ఎరవేసేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో నియోజకవర్గాల్లో రాజకీయ పోటీ తీవ్రమై రాష్ట్రమంతా పొలిటికల్ హీటెక్కింది.

## తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి

### సిపిఐ అనుబంధ సంఘం సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హామీ



**ప్రజాపక్షం/తొర్రూరు :** తొర్రూరు పట్టణం అన్ని రంగాల్లో ముందుండాలంటే కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీతోనే సాధ్యమని ఆ దిశగా అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ రాజకీయాలకతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో సిపిఐ అనుబంధ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తొర్రూరు పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, సిపిఐ కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రజాస్వామ్య శక్తులు ఏకతాటిపై నిలవాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పట్టణ ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తే తొర్రూరును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లవచ్చని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. వార్డు సిపిఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ కలిసి పని చేస్తే తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, ఎఐటియుసిజిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మ ణ్, పేరబోయిన కిరణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, స్థానిక పార్టీ నాయకులు, కార్మికులు, బండ కార్మిక సంఘం నాయకులు మంగళపల్లి మల్లయ్య, హమాలీ నాయకులు వీరన్న, సివిల్ సప్లయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు వస్తేనే హామీలు...



నర్సంపేటలో కెటిఆర్ రోడ్‌షో

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఎన్నికలు వస్తేనే హామీలు... అధికారంలోకి వచ్చాక వాటి ఊసెత్తని కాంగ్రెస్ ప్రభుత్వమని, ఆరు గ్యారంటీల అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నర్సంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన భారీ ర్యాలీ, రోడ్‌షో కార్యక్రమంలో కెటిఆర్ పాల్గొన్నారు. పట్టణంలోని వరంగల్ రోడ్డు నుండి పాకాల సెంటర్ వరకు రోడ్‌షో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 30 వార్డుల్లోనూ బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను పూర్తిగా మరిచిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని, పాలన దిశ దశ తప్పిందని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులు అధికార మత్తులో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పాలనతో పోలిక బిఆర్ఎస్ హయాంలో నర్సంపేట ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసన్నారు. రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం కీలకంగా పనిచేసిందన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సంపేట నుంచే కాంగ్రెస్ పతనానికి నాంది పలకాలని కెటిఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిపించి సత్తా చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ జెడ్‌పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ జెడ్‌పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, గటికె అజయ్‌కుమార్‌తో పాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, మహిళా నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీకాతో బాలుడికి అస్వస్థత..

### పల్లె దవాఖానా వద్ద బంధువుల నిరసన..



**ప్రజాపక్షం/నడికూడ:**నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పర్శవేన రాజ్ కుమార్ కుమారుడికి(50) రోజుల బాబుకి పల్లె దవఖాన యందు ఏఎన్ఎం పెంట టీకా ఇంజక్షన్ వేయడంతో బాలుడికి వికటించడంతో బాలుడిని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకుపోయిన సంఘటన చోటు చేసుకుంది.ఈ సందర్భంగా బాధితులు రాజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మా కుమారుడికి ఇంజక్షన్ వేసే క్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లతో గొడవ పడుతూ నార్మల్ మజిల్ కాకుండా ఇంటర్ మజిల్కు టచ్ ఐ ఇన్ఫెక్షన్ గా తయారైందని రెండో రోజు తర్వాత ఎక్కువ కావడంతో ప్రైవేట్ హాస్పిటలుకు తీసుకెళ్లినామని అక్కడ బాలుడికి ట్రీట్మెంట్ అందించారు.ఏఎన్ఎం నిర్లక్ష్యం వల్లే నా కుమారుడికి ఈ పరిస్థితి వచ్చిందని మాకు న్యాయం జరగాలని ఏఎన్ఎం పై చర్య తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నామని తెలిపారు.

**క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం..**

**ఇన్‌చార్జ్ మండల వైద్యాధికారిని స్వాతి..**

ఈ బాలుడి పరిస్థితి పట్ల ఏఎన్ఎం పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సున్నితమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని వేరే సిబ్బందికి కూడా ఈ విషయంలో అవగాహన చేయడం, ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ మండల వైద్యాధికారిని స్వాతి తెలిపారు.బాధితులు ఇచ్చిన కంప్లైంట్‌ను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని,ఇంజక్షన్ వేస్తే కొంతమంది పిల్లలకు వాపు వస్తుందని,మరో కొంత మంది పిల్లలకు వాపు రాదని,పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశానుగుణంగా వ్యవహరిస్తామని తెలిపారు.

## రూ.12 కోట్లతో నిర్మించిన అతిథి గృహం ప్రారంభం



**ప్రజాపక్షం/రేగొండ :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాప పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం 12 కోట్ల 15 లక్షల నిధులతో చేపట్టిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులను పరిశీలించారు. ఆలయ ఆవరణంలో రావి మొక్కను నాటారు. నూతనంగా నిర్మించిన వివిఐపి అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యటక అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణం, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవదాయ శాఖ కమిషనర్ హరీష్, ఈవో మహేష్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'రుద్ర' గ్రంథావిష్కరణకు మెగాస్టార్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**హైదరాబాద్ మెగాస్టార్ చిరంజీవి నివాసంలో కొండా సురేఖ కొండా సుష్మిత పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి శివ పురాణంపై యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో అటవీ దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ కూతరు కొండా సుష్మిత పటేల్ రచించిన రుద్ర పుస్తకాన్ని మెగాస్టార్ చిరంజీవి ఆవిష్కరించారు. ఆధ్మాతిక విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని యువతకు చేరువ చేసేలా ఇలాంటి పుస్తకం రూపొందించడం చాలా సంతోషంగా ఉందని, నేటి తరానికి ఇలాంటి విలువైన గ్రంథాలు అవసరమని మెగాస్టార్ కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు అందించాలని ఆకాంక్షించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన చిరంజీవికి కొండా సురేఖ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో ఉత్సాహం.. హోరెత్తిన ప్రచారాలు




**ప్రజాపక్షం/జనగామ :**మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. ప్రచారానికి ఒక్క రోజు మాత్రమే ఉంది. జనగామలో మాత్రం కాంగ్రెస్ ఉత్సాహంలో ఉంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కార్నర్ మీటింగ్‌ల అనంతరం పరిస్థితి కాంగ్రెస్ మిత్రపక్షాలలైన సిపిఐ, సిపిఎంల వైపు తిరిగింది. బిఆర్ఎస్ వార్డు మీటింగ్‌లతో షో చేస్తున్నా కాంగ్రెస్ మాత్రం చాపకింది నీరులా ఓటర్లను ఆకట్టుకుంది. అత్యధిక స్థానాల్లో గెలుపొంది జనగామ మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 11న జరగనుంది. ప్రచారం 9వ తేది సాయంత్రం 5 గంటలతో ముగుస్తుంది. ప్రచార సమ యం దగ్గర పడడంతో ఆదివారం ఇరు పార్టీలు పోటాపోటీగా ప్రచారం చేశాయి. కాంగ్రెస్ నుండి కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్ని తానై పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. టిక్కెట్ల కేటాయింపు మొదలుకొని అభ్యర్థుల ప్రచారం, ఎక్కడా ఎలా ఉందనే దానిపై నిత్యం పరిశీలిస్తూ క్యాడర్‌ను ముందుకు నడిపిస్తున్నారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం**

జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. ఎలాగైనా గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో పాల్గొనడంతో పాటు గెలుపు కోసం ఆహర్నిషలు కృషి చేస్తున్నాయి. ప్రధానంగా సిపిఐ, సిపిఎంతో పొత్తు వారికి ఎక్కువగా కలిసి వస్తుందననే చెప్పాలి. ఆ పార్టీలకు జనగామలో ఎక్కువ శాతం ఓటు బ్యాంక్ ఉండడం కాంగ్రెస్‌కు కలిసి రానుంది.

**అంతా ప్రశాంత్‌రెడ్డియే**

జనగామ మున్సిపాల్టీ ఎన్నికల్లో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డియే అంతా తానై చూస్తున్నారు. ఎంఎల్‌ఎ, ఎంపి ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంపై పట్టు సాధించిన ఆయన మున్సిపల్ ఎన్నికల్లోనూ పట్టు సాధించారు. నోటిఫికేషన్ వచ్చి రోజు నుండి టిక్కెట్ల కేటాయింపు, ప్రచారం, ముఖ్యలు రాక, ప్రచారంలో అభ్యర్థులు, వార్డు ఇంచార్జీలు ఇలా అన్ని తానై చూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డి మార్క్ కనిపిస్తుందని కాంగ్రెస్ నాయకలు చెబుతున్న పరిస్థితి. పొంగులేటి కార్నరల్ మీటింగ్‌లోనూ ప్రశాంత్‌రెడ్డిని డిసిసి అధ్యక్షులుగా చేయాలన్న నినాధాలు హోరెత్తాయి. దీన్ని బట్టి చూస్తే జనగామ కాంగ్రెస్‌కు భవిష్యత్తు నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డియే అన్నది చెప్పక తప్పదు.

## ఇది అహంకారానికి, అభిమానానికి జరుగుతున్న ఎన్నికల యుద్ధం

ప్రచారంలో తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇది అహంకారానికి అభిమానానికి జరుగుతున్న యుద్ధమని అహంకారాన్ని తరిమికొట్టి మీ ఆత్మ అభిమానాన్ని గెలిపించుకోవాలన చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా రోడ్ షోలో తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్ మాట్లాడారు. నేతన్నలకు న్యాయం జరగాలంటే ఆది శ్రీనివాస్ కు, కేకే మహేందర్ రెడ్డి కి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. 11వ తేదీన జరుగుతున్న ఎన్నికలలో ఒకటి నుండి 39 వార్డులలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నా చర్మాన్ని ఒలిసి సిరిసిల్ల ప్రజలకు చెప్పులు కుట్టించిన తక్కువే అన్న కేటీఆర్ నేతన్నలు కష్టపడి నేసిన బతుకమ్మ చీరలకు 300 కోట్ల బకాయిలు పెట్టి పోయారని ఎద్దేవా చేశారు. ఆయన మాటలు నమ్మి బకాయిలు పెట్టిన నాయకత్వం కావాలో నేతన్నలకు పనిని కల్పించే ప్రభుత్వం కావాలో నిర్ణయించుకోవాలన్నారు. మీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గెలిస్తే జిల్లా మంత్రి వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం మీకు ఉందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బాకీలను నేతన్నలకు అందించిన ఘనుడు ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి లు అన్నారు. వీరోచితంగా ఎన్నో సంవత్సరాల నుండి కింద పడ్డ లేచి మీతో కలిసి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, చొప్పదండి ప్రకాష్, చక్రధర్ రెడ్డి, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, సంగీతం శ్రీనాథ్ 39 వార్డుల అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఎస్ ఆర్ ఆర్ కళాశాలను సందర్శించారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే సెంటర్ తో పాటు బ్యాలెట్ బాక్సులు భద్రపరుచు గదులు, కౌంటింగ్ హాల్ ను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ భద్రత ఏర్పాట్ల నేపథ్యంలో పోలీస్ బంధోబస్తు నిర్వహణకు కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సీపీ గౌస్ ఆలం నిశితంగా పరిశీలించి, పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. భారీ బంధోబస్తు ఏర్పాటు పై కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో సుదీర్ఘంగా చర్చించారు. బారీ బంధోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలక సంస్థ సంస్థ అధికారులతో కలిసి నగరంలోని పోలింగ్ స్టేషన్ ను సందర్శించి, పోలింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేసిన వసతులు సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భారీ పోలింగ్ బంధోబస్తు మధ్య పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 11వ తేదిన జరగబోయే పోలింగ్ కోసం 477 పోలింగ్ స్టేషన్లను గుర్తించి, పోలింగ్ కు కావల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా వసతి సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఏసిపి వెంకటరమణ, సిఐలు సృజన్ రెడ్డి, రాంచంధర్ రావు, తిరుమల్, నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కానిస్టేబుల్ రమేశ్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన సిపి రశ్మీపేరుమాల్

**ప్రజాపక్షం/సిద్దిపేట:** విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు.. పోలీసు ప్రవర్తన నియామవళి ఉల్లంఘించినందుకు కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె.రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాల్ ఉత్తర్వులుజారీ చేశారు. హెడ్ క్వార్టర్స్‌లో డ్యూటీకి హాజరుకావాలని ఆదేశించినప్పటికి సదరు కానిస్టేబుల్ విధులకు హాజరుకాకుండా ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరై క్రమశిక్షణ రాహిత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. కానిస్టేబుల్ రమేశ్ విధులకు గైర్హాజరై సమయంలో తన సొంత మున్సిపాల్టీ చేర్యాలలో ఉన్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఆతని భార్య చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తుండగా ఆమెకు మద్దతుగా రమేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆధారాలతో సహా నిరూపితమైందన్నారు. ఒక బాధ్యతాయుతమైన పోలీస్ వ్యవస్థలో ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసు నియామలో క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యేవరకు కె. రమేశ్‌ను సస్పెన్షన్‌లో ఉంచుతూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నరకంగా మారిన రాత్రి ప్రయాణం

ప్రమాదాలకు ప్రధాన కారణం.. ఎల్ఇడి లైట్లు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయి.కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు అవ్వడంతో వాహనదారులు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతుంది. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు కానీ ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక,కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.కనుక సంబంధిత అధికారులు వాహనాలహెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈ డి లైట్ల గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ,బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయం అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి మరి.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని 16 వ డివిజన్లో లో ఓడిపోతామనే భయంతో కొందరు పనికిమాలిన వాళ్ళు కార్పొరేటర్ అభ్యర్థి జగన్ రెడ్డి మనుషులను బెదిరిస్తున్నారని ఆ బెదిరింపులకు ఎవరు భయపడవద్దని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు. ఆదివారం కరీంనగర్లోని 16వ డివిజన్ మల్కాపూర్ లక్ష్మీపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్‌రెడ్డికి మద్దతుగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఓడిపోతామని భయంతోనే జగన్‌రెడ్డి మనుషులను కొందరు పనికిమాలిన వాళ్ళు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆ బెదిరింపులకు ఎవరు భయపడరని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెదిరింపులపై పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని వారు తగిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగన్ రెడ్డిని డివిజన్ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఈశ్వర్ గౌడ్, కోటోజు శ్రీనివాసు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయిన మాజీ ఎమ్మెల్సీ**

కరీంనగర్‌లో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సంతోష్ కుమార్ సత్కరించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో తాజా రాజకీయ పరిస్థితులపై మంత్రి చర్చించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రికి సంతోష్ కుమార్ పలు సూచనలు చేశారు. అన్నింటినీ సావధానంగా విన్న మంత్రి కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సంతోష్ కుమార్‌కు మంత్రి సూచించారు. అన్ని డివిజన్ లో అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉన్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇన్చార్జి మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు కాంగ్రెస్ విజయం సాధించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అందుకు కష్టపడి పని చేస్తానని మంత్రికి తెలిపారు.

## అభివృద్ధిని వివరిస్తూ..మంత్రి ప్రచారం



**ప్రజాపక్షం/ధర్మపురి:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అలుపెరగని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని 6,12,13వ వార్డుల్లో ఇంటింటా ప్రచారం జరిపారు. గడిచిన రెండేళ్ళలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అభివృద్ధికి పట్టంకట్టాలని ఓటర్లను కోరుతున్నారు. ఈ సందర్భంగా 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు సాగారు. వార్డుల్లోని సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో ఏ వాడకు వెళ్లినా ప్రజల మద్దతు తమ కాంగ్రెస్ అభ్యర్థులకే ఉందని, పురపాలికలోని 15వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాదించనున్నారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

**భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలి**

ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయంలోని నిత్యాన్నదాన సత్రాన్ని ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి పరిసరాలను నిత్యం ప్రరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అన్నదాన సత్రంలో అందిస్తున్న భోజనం ఎలా ఉందని భక్తులను మంత్రి అడ్లూరి అడిగి తెలుసుకున్నారు. నిత్యాన్నదాన సత్రంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన నిధులను తన వంతుగా అందిస్తానని అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కరీంనగర్‌లో మంత్రుల ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావులు ఆదివారం విస్తతంగా ప్రచారం నిర్వహించారు. కార్పోరేషన్ లో పరిధిలోని 50వ డివిజన్ జ్యోతి నగర్ లో రాచకొండ చక్రధర్ రావుకు మద్దతుగా, 46వ డివిజన్ లో మల్లికార్జున రాజేందర్ కు మద్దతుగా, బొమ్మకల్ 6వ డివిజన్ లో కపిల్ మాధవ్ మద్దతుగా, బుట్టిరాజరాం కాలని లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 25వ డివిజన్ గంట శ్రీనివాస్, 26వ డివిజన్ వైద్యుల అంజన్ కుమార్, 3వ డివిజన్ నుండి మూల సృజన, 2వ డివిజన్ లో కొలగాని అనిల్, 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల నరేంద్ర ప్రసాద్, 55వ డివిజన్ అభ్యర్థి జ్యోతి, 37వ డివిజన్ మంద రజిత, 38 డివిజన్ దేశబోయిన హారిక, 56 డివిజన్ లలో గూడూరి శారద, 62వ డివిజన్ మంకమ్మ తోట లో నాగ సముద్రాల సంధ్య, 15వ డివిజన్ చింతకుంట, శాంతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంకణాల అనురాధ కి కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేబట్టిన నుంచి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. కరీంనగర్ కు డంపింగ్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు చేస్తుందని తెలిపారు. కరీంనగర్ కార్పోరేషన్ బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ పట్టణాల్లో పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో 'డ్రైడే'

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** రెండవ సాధరణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్=ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఈనెల 9వ తేది ఫిబ్రవరీ 2026 నుండి సాయంత్రం 11వ తేది పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరీ ఉదయం 8గంటల నుండి ఓట్ల లెక్కింపు ముగిసేవరకు ఎన్నికలు జరిగే మున్సిపాల్టీల్లో డ్రై డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హైమావతి తెలిపారు. జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న దుబ్బాక. గజ్వేల్. ప్రజ్ఞాపూర్, చేర్యాల,హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా డ్రై డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ఆ సమయంలో ఆయా మున్సిపల్ పరిధిలో గల మద్యం దుకాణాలు. రిటైల్ షాపులు, 2బి బార్స్,కల్లు దుకాణాలను అన్ని మూసిఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. నిబందనలు ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

## సుభాష్ నగర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్

ప్రసంగించిన తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్


భారీగా హాజరైన మహిళలు



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహించడానికి వచ్చారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వేములవాడ మున్సిపల్‌గా ఏర్పడిన తరువాత ఇది మూడవ మున్సిపల్ ఎన్నిక, మొదటి సారి బీజేపీకి అవకాశం ఇచ్చారు. రెండోవ సారి బిఆర్ఎస్ కి అవకాశం ఇచ్చారు. 10 ఏళ్లలో వేములవాడ అభివృద్ధి వెనక్కి పోయింది. వేములవాడ అభివృద్ధి జరగాలంటే ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రారంభించిన ఆగిపోయిన తిప్పాపూర్ బ్రిడ్జి ఇప్పుడు మొదలైందని అన్నారు. తిప్పాపూర్ బస్‌స్టేషన్ ఆధునీకరణకు 2 కోట్లు మంజూరు చేశారన్నారు. రాజన్న గుడి కనిపించేలా 80 ఫీట్స్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. అర్ధ రాత్రులు కూడా గుడి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 150 కోట్ల తో రాజన్న గుడి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేసీఆర్ 2018 లో ఏటా 100 కోట్ల చొప్పున రాజన్న గుడికి 500 కోట్లు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి అయినా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ హయంలో ముఖ్యమంత్రి, మంత్రులు వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్ గెలిస్తే స్థానిక ఎమ్మెల్యేకు, మంత్రులకు మీ సమస్యలు చెప్పుకుంటారన్నారు. 8వ వార్డులో సాగరం వెంకటస్వామి, 10 వ వార్డులో సిరిగిరి సంగీత, 9 వ వార్డులో నీలం మమత, 23 వ వార్డులో నామాల ఉమ, 22 వ వార్డు ఇప్పపూల మమత లకు మద్దతుగా మంత్రులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసింది. గత ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో చేయలేనిది రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని, అధికారంలో ఉన్న పార్టీకి అవకాశాలు ఇస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో దుబ్బాకలో కుంటుపడిన అభివృద్ధి

మంత్రి వివేక్ వెంకటస్వామి



**ప్రజాపక్షం/సిద్దిపేట/దుబ్బాక:** బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక అభివృద్ధి కుంటుపడిందని.. పాలకులు దుబ్బాకను దోచుకున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. దుబ్బాక నిధులను గత పాలకులు సిద్దిపేటకు తరలించి దుబ్బాక ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం కాలనీ, రామలింగారెడ్డి కాలనీ, చేర్వాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలసి మంత్రి వివేక్ వెంకటస్వామి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాకుండ ఇండిపెండెంట్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఆధిష్టానం ఆ దేశాల మేరకు శ్రవణ్ కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదప్రజలకుసన్న బియ్యం, రేషన్‌కార్డులు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు పంపిణి చేయటం జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాల్టీలో 20వార్డులో ఉ న్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. త్వరలో దుబ్బాక బస్ డిపోకు 10 బస్సులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని వెల్లడించారు. బిఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న రోజుల్లో ఆ పార్టీ నాయకులు ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడటం తప్పా అభివృద్ధి చేయలేడని విమర్శించారు. కెసిఆర్ ఇంట్లో దోచుకున్న డబ్బులు వాటాల విషయంలో పంచాయతీ నడుస్తుందని ఆరోపించారు. ఇప్పటికైన మున్సిపాల్టీలో ఓటర్లు ఆలోచించి బిఆర్ఎస్ బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులను ఓటుతోగుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## ధర్మపురి పట్టణంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**ప్రజాపక్షం/ధర్మపురి:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాదారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పోలీస్ శాఖ అధికారులు ధర్మపురి పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘుచందర్, ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి ల ఆధ్వర్యంలో సర్కిల్ సిబ్బందితో పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని డీఎస్పీ సూచించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు గురుక మహేష్ , పులిచెర్ల ఉదయ్ కుమార్ ,ఏలూరి కిరణ్ కుమార్ , కృష్ణ సాగర్ రెడ్డి 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల పక్రియ సజావుగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జగిత్యాల :** రానున్న మున్సిపల్ ఎన్నికల పక్రియను అధికారులు సజావుగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మెస్మా భవనంలో నిర్వహిస్తున్న బ్యాలెట్ పేపర్ల పర్యవేక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల నిర్వాహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం పరిశీలన పక్రియ కొనసాగుందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందన తదితరరులు ఉన్నారు.

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌తో అభివృద్ధి అసాధ్యం

హుస్నాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల్లో కే ంద్ర మంత్రి బండి సంజయ్




**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ఫిబ్రవరి 8 . తెలంగాణలో పది ఏళ్లు అధికారం చేపట్టిన బిఆర్ ఎస్ పార్టీ , కాంగ్రెస్ పార్టీలతో అభివృద్ధి కాదు ఒక్కసారి భారతీయ జనతపార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధికి నిధులు తెస్తామని కేంద్ర హోంశాఖ సహయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఆధివారం అయన హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సభలో పాల్గోని మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంను దివాలాతీయించారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నాదగ్గర ఒక్క పైసా లేదు నన్ను కోసీన డబ్బులు లేవన్న ముఖ్య మంత్రి రేవంతురెడ్డి మరి ఏ లెక్కన్న అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. కాం గ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఎక్కడ పాయే, 25వందల నిరుద్యోగ బృతి స్కూటి లు పంపిని ఎక్కడికి పోయినాయి కాంగ్రెస్ ప్ర భుత్వం ఇచ్చిన మాటలు ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికే ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జాతీయ రహదారి ఏర్పాటుకు నిధులు ఇచ్చాం, రాష్ట్రంలో అభివృద్ధి కోసం వేల కోట్ల నిధుల తెచ్చాం. కేంద్ర నిధులతో సీ సి రోడ్లు , మురికి కాల్వల నిధులు , పేదలకు పక్క ఇళ్లు నిర్మాణం కోసం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. హుస్నాబాద్ నుండి బడి పిల్లల కోసం నా పార్ల మెంటు పరిదిలో 20వేల సైకిల్లాను పంపిని చేశామన్నారు. పిల్లకు కాలేజీ ఫీజులు నేనే చెల్లించాను. త్వరలో 9వ తరగతి పిల్లలకు సైకిల్లను ఇస్తామన్నారు. ఇక్కడ బోర్లు వేయిం చాం, ప్రభుత్వ దావాఖనలో 3 కోట్లతో మిషన్లు ఇప్పించామన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థుల తో పార్టీ ఫిరాయించబోమని అభివృద్ధికి కట్టబడి పని చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాల్గోన్నారు.

